

సంఘం సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్

## భవన నిర్మాణానికి విరాళం

కడ్తాల్, నవంబర్ 8: నాయీ బ్రాహ్మణుల కుల సంఘం కమ్యూనిటీ భవనానికి శుక్రవారం కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్ రూ.50 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘాల భవనాలకు ప్రభుత్వం చేయూతనందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అంజయ్య, రాజు, వెంకటేశ్, లక్ష్మణ్, శివ, ధోని, గోపాల్ పాల్గొన్నారు.

## ఇబ్బందుల్లేకుండా కొనుగోలు చేపట్టాలి



పత్తిని పరిశీలిస్తున్న డివిజన్ సహాయ వ్యవసాయ అధికారి ఆదిలక్ష్మి

ఆమనగల్లు, నవంబర్ 8: పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేపట్టాలని ఆమనగల్లు డివిజన్ సహాయ వ్యవసాయ అధికారి ఆదిలక్ష్మి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని పోలేపల్లిలోని శ్రీ అభిషేక్ కాటన్‌మిల్‌లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం పత్తి పంట తేమ 8 శాతం నుంచి 12 శాతం ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీసీఐ అధికారి లక్ష్మణ్‌రావు, రైతులు ఉన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతంచేయాలి



ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 8 : నేడు ఇబ్రహీంపట్నంలోని శాస్త్రాగార్డెన్‌లో నిర్వహించే మాలల ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సమావేశం విజయవంతం చేయాలని మాల ఐక్యవేదిక నియోజకవర్గ కన్వీనర్ మారయ్య అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 9న ఇబ్రహీంపట్నంలో నిర్వహించే నియోజకవర్గస్థాయి మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి పలువురు ఎమ్మెల్యేలు, మాలల ఐక్యవేదిక నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక నాయకులు రాములు, జగన్, రాములు, మల్లేశ్, అంజయ్య, యాదయ్య, యాదయ్య, మహేశ్‌కుమార్, జగన్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరిస్తా



రోడ్డుపై నిలిచిన మురికి నీటిని ప్రజలతో కలిసి పరిశీలిస్తున్న నాయకుడు జగన్ మాదిగ

మాడ్గుల, నవంబర్ 8: మండల పరిధిలోని నల్లచెరువు గ్రామంలో నెలకొన్న సమస్యలను తన స్వంత నిధులతో పరిష్కరిస్తానని నాయకుడు కట్ట జగన్ మాదిగ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను శుక్రవారం గ్రామ ప్రజలతో కలిసి ఆయన పరిశీలించారు.

## ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

మంచాల, నవంబర్ 8: బుగ్గరామలింగేశ్వర జాతరకు సంబంధించి శాఖల వారీగా కేటాయించిన పనులను త్వరగా పూర్తి చేయాలని మంచాల ఎంపీడీవో బాలశంకర్ అన్నారు. శుక్రవారం మంచాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 15న కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రారంభమయ్యే బుగ్గరామలింగేశ్వర స్వామి జాతరను విజయవంతం చేయడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అన్ని శాఖల అధికారులకు కేటాయించిన పనులను జాతరకు ముందే పూర్తి చేసే విధంగా పనిచేయాలని సూచించారు.

## కొత్తూరులో ఛాట్ పూజలు



కొత్తూరు, నవంబర్ 8: కొత్తూరులో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఛాట్ పూజలో కొత్తూరు బీఆర్ఎస్ నాయకులు పాల్గొని శుక్రవారం పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవేందర్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ యువ నాయకుడు శివచారి, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేందర్‌రెడ్డి ఆశయసాధనకు కృషి చేయాలి

షాబాద్, నవంబర్ 8 : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్ఆర్ స్టేడియంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, పట్నం అవినాశ్‌రెడ్డి, పట్నం రినీశ్‌రెడ్డి, పట్నం హితీశ్‌రెడ్డిలతో కలిసి రాజేందర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాంతంలో రాజేందర్‌రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ షాబాద్, చేవెళ్ల మండలాల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చల్లా శేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు కోట్ల మహేందర్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ఎంఏ మతీన్, శేరిగూడెం వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



షాబాద్‌లో రాజేందర్‌రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, పట్నం అవినాశ్‌రెడ్డి

**రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి**

చేవెళ్లటౌన్ : దివంగత పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి తెలిపారు. పట్నం రాజేందర్‌రెడ్డి జయంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి వారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాజేందర్‌రెడ్డి ఆశయ సాధన కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పట్నం అవినాశ్‌రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్లు మిట్టీ మాణిక్యరెడ్డి, నర్సింహులు, మాజీ సర్పంచ్‌లు శైలజ ఆగిరెడ్డి, శంకర్‌యాదవ్, నాయకులు చింటు, రాములు, వెంకటేశ్, నర్సింహులు ఉన్నారు.

## ప్రభుత్వం పీఆర్సీని అమలు చేయాలి

**ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందంగౌడ్**



మాట్లాడుతున్న ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్

ఆమనగల్లు, నవంబర్ 8: ప్రభుత్వం పెండింగ్ పీఆర్సీని వెంటనే అమలు చేయాలని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందంగౌడ్ అన్నారు. ఆమనగల్లు మండల కేంద్రంలోని ఎస్టీయూటీఎస్ సంఘం భవనంలో శుక్రవారం ముఖ్యసభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగస్తుల పీఆర్సీ అమలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన అన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు వెంటనే మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సింహారెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సదయ్య, రాష్ట్ర బాధ్యులు కృష్ణారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పోల్‌రెడ్డి, రవి, రామ సుబ్బారావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూపాల్, సభ్యులు కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, పరమేశ్వర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, పాండు, మండల అధ్యక్షుడు కసిరెడ్డి అశోక్‌రెడ్డి, వివిధ జిల్లాల, మండలాల నాయకులు సుధాకర్, బాలనర్సింహ, సుదర్శన్‌రెడ్డి, ఇఫ్తాకార్, నవీన్‌కుమార్, విఘ్నేశ్వర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వసతుల కల్పనకు పెద్దపీట



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ జయశ్రీ, వైస్ చైర్‌పర్సన్ సంపూర్ణారెడ్డి, కౌన్సిలర్ హరిశంకర్ తదితరులు

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 8: కనీస వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ జయశ్రీ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 22వ వార్డు పరిధి కుంట్లూరు రత్న కాలనీలో రూ.40 లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు కౌన్సిలర్ చెవుల హరిశంకర్ ముదిరాజ్, వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డితో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ.. సకాలంలో పనులు పూర్తిచేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అనుపమరెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి, డీఈఈ శివానందం, నాయకులు విజయ్‌శేకర్‌రెడ్డి, సుప్రసేనారెడ్డి, కొండల్‌గౌడ్, రత్న కాలనీ అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మదనాచారి, నర్సింహ, కాలనీ పెద్దలు నరసింహారావు, దినేశ్‌రెడ్డి, లక్ష్మణాచారి, కృష్ణగౌడ్, రవీందర్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, నందకుమార్, రజిని, మంజుల, కల్పన, యాదమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ



మొక్క నాటుతున్న స్వామిజీ జగద్గురు శంకరాచార్య

కడ్తాల్, నవంబర్ 8: మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ సాధ్యమని ఉత్తరాఖండ్‌లోని రాజరాజేశ్వరి ఆశ్రమ స్వామిజీ జగద్గురు శంకరాచార్య అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండల పరిధిలోని ఆన్మాస్‌పల్లిలోని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఎర్త్ సెంటర్‌ను స్వామిజీ జగద్గురు శంకరాచార్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి సన్మానించారు. అనంతరం ఎర్త్ సెంటర్‌లో జగద్గురు శంకరాచార్య మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉత్తరాఖండ్ ఆశ్రమ పీఠాధిపతి ప్రకాశ్‌నంద, మాజీ సర్పంచ్ శంకర్, జగన్‌గౌడ్ పాల్గొన్నారు.

## సర్వేను పకడ్బందీగా చేపట్టాలి



మంచాల, నవంబర్ 8: మండలంలోని వివిధ గ్రామాల్లో చేపడుతున్న సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని మంచాల ఎంపీడీవో బాలశంకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిత్తాపూర్, మంచాల తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా నిర్వహించాలని ఎన్యుమరేటర్లకు ఆయన సూచించారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి



మండల స్థాయి టెస్ట్‌కు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కందుకూరు, నవంబర్ 8 : విద్యార్థులు చిన్నప్పటి నుంచి శాస్త్రీయ దృక్పథం ఏర్పాటు చేసుకోవాలని మండల పరిధిలోని పులిమామిడి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి తెలిపారు. మండల టీఎస్ యూటీఫ్, జనవిజ్ఞాన వేదికలు సంయుక్తంగా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను పులిమామిడి పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూఢనమ్మకాలను నమ్మవద్దని సూచించారు. 160 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా చందన, దీక్షిత, సంజన, మేఘన. విజయ్, రిషికేషన్ మండలస్థాయిలో ఎంపికయ్యారని తెలిపారు. మండల స్థాయిలో ఈ నెల 21న పరీక్షలు నిర్వహించనున్నట్లు టీఎస్ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఇన్‌చార్జి డాక్టర్ బుగ్గ రాములు తెలిపారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రసన్న దేవి, స్టాన్లీ ,చెన్నయ్య, ఉపాధ్యాయులు జయంతి, శ్రీవిద్య, శిరీష, స్వామి, వాణిశ్రీ, బుచ్చయ్య, సత్యనారాయణ, రామారావు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించండి

మంచాల, నవంబర్ 8: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి సుధారెడ్డి తెలిపారు. శుక్రవారం మంచాల మండలం తాళ్లపల్లిగూడ గ్రామంలో గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు ఎ.శ్రీశైలం, కె.రామ్‌చందర్, శివరాజు, వంశీ పాల్గొన్నారు.



తాళ్ల పల్లి గూడలో పశువుకు టీకా వస్తున్న వైద్యాధికారి సుధారెడ్డి

**టీకాలు వేయించాలి**

షాబాద్ : రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని షాబాద్, రేగడిదోస్వాడ పశువైద్యాధికారులు స్రవంతి, చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని సీతారాంపూర్, వెంకమ్మగూడ, ముద్దెంగూడ, మరియాపూర్ గ్రామాల్లో సిబ్బందితో కలిసి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది బలరాం, కృష్ణమూర్తి, శ్రీకాంత్, శ్రీనివాస్, సుధాకర్, బాల్‌రాజ్, రాణి, రైతులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే దీక్షలు



దీక్షలో కూర్చున్న హమాలీ సంఘం నాయకులు

కడ్తాల్ (తలకొండపల్లి) నవంబర్ 8: గట్టిప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గట్టిప్పలపల్లి గ్రామస్తులు జేఏసీ ఆధ్వర్యంలో అందోళన చేస్తున్నారు. శుక్రవారం ఎనిమిదవ రోజు దీక్షలో హమలీ సంఘం నాయకులు కూర్చునారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గట్టిప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మోకురాల ఆశోక్ గౌడ్, వైస్ చైర్మన్ శరత్‌చంద్ర, నాయకులు మోహన్‌రెడ్డి, క్రిష్ణయ్య, నవీన్‌కుమార్, అనిల్, మహేందర్, రాజు, వెంకటయ్య, చెన్నయ్య, మోహన్, మైసయ్య, రాములు, ఆంజనేయులు ఉన్నారు.

## సర్వేకు అందరూ సహకరించాలి

ఆర్కేపురం, నవంబర్ 8 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుం బ సర్వేలో బ్రాహ్మణులందరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య (టీబీఎస్ఎస్ఎస్) గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ఆర్కేపురం డివిజన్‌లో నిర్వహించిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. ఉప శాఖలకు అతీతంగా బ్రా హ్మణుల సంఖ్యా బలం నిరూపించుకునే అవకాశం ఆసన్నమైందన్నారు. అన్ని రంగాలలో బ్రాహ్మణులకు గుర్తింపు తెచ్చుకోవడానికి ఈ కుల గణన కార్యక్రమంలో ఉప శాఖల ప్రస్తావన కాకుండా కేవలం బ్రాహ్మణ కులంగా మాత్రమే నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి భాస్కర మూర్తి, కోశాధికారి రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు హేయమైన చర్య

ఆర్కేపురం, నవంబర్ 8 : అక్రమ అరెస్టులతో సమస్యలపై ప్రశ్నించకుండా ఆపుదామనుకోవడం కాంగ్రెస్ పార్టీ మూర్ఖత్వమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సంగెంలో సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్ర ఉండటంతో ఉమ్మడి నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలోని తన నివాసంలో చైతన్యపురి పోలీసులు ముందస్తు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభాకర్‌రెడ్డి నివాసానికి తరలివెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చేసి ఏదేదో చేద్దామనుకుంటున్నారని, రాజకీయ పార్టీని అక్రమ అరెస్టులతో ఆపుదామనుకుంటే అంతకుమించిన తెలివి తక్కువ తనం మరొక్కటి లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన బీఆర్ఎస్‌ను అడ్డుకోలేరని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల శేఖర్, రమేశ్ కురుమ ఉన్నారు.

## పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం

మలక్‌పేట, నవంబర్ 8: పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఏడేండ్లుగా యువతిని వాడుకొని మోసం చేసిన యువకుడిపై చాదర్‌ఘాట్ పోలీసులు కేసు నమోదు చేశారు. చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ రాజు కథనం ప్రకారం.. ఏపీలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన యువతి, యువకుడు అనిల్ కుటుంబాలు కొన్నేళ్లక్రితం జీవనోపాధికి నగరానికి వచ్చి పాత మలక్‌పేట డివిజన్‌లోని ఎంసీహెచ్ కాలనీలో నివాసముంటున్నాయి. ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న అనిల్, ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న ఓ యువతితో పరిచయం పెంచుకొని లోబర్చుకున్నాడు. పెళ్లి విషయం తీసినప్పుడల్లా రేపు, మాపు అంటూ వాయిదాలు వేసుకొచ్చిన అనిల్ ఆ తర్వాత ముఖం చాటేయటంతో శుక్రవారం యువతి చాదర్‌ఘాట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ రాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అధ్వానంగా గ్రామీణ రోడ్లు


మొయినాబాద్, నవంబర్ 8 : గ్రామీణ రోడ్లు దయనీయ స్థితిలో ఉన్నాయని... రోడ్ల బాగోగులు పట్టించుకునే నాథుడే కరువయ్యాడని సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సీపీఐ నాయకులు మండలంలో అధ్వానంగా మారిన వివిధ గ్రామాల రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ రోడ్లు అభివృద్ధి చేయడంలో విఫలమైందని చెప్పారు. ఏ గ్రామానికి వెళ్లినా రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని తెలిపారు. మండలంలోని నక్కలపల్లి, కేతిరెడ్డిపల్లి, శ్రీరాంనగర్, వెంకటాపూర్, సజ్జన్‌పల్లి, చాకలిగూడ,పెద్దమంగళారం, చిన్నమంగళారం, మోత్కుపల్లి, చందానగర్, కనకమామిడి, అప్పారెడ్డిగూడ గ్రామాలకు చెందిన పంచాయతీ రాజ్ రోడ్లు పూర్తిగా గుంతలు ఏర్పడ్డాయని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించిన మరమ్మతులు చేయాలని సూచించారు. వారి వెంట సీపీఐ కార్యదర్శి సత్యనారాయణగౌడ్, నాయకులు కె రత్నం, ఎండీ జాంగీర్, ప్రభాకర్, వెంకటయ్య, నర్సింహులుగౌడ్, విఠలయ్య, రాములు, రవీందర్‌రెడ్డి, సుగుణాకర్‌రావు, రాజు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



లారీలో తరలిస్తున్న రేషన్ బియ్యం

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 8: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న దాదాపు 27 క్వింటాళ్ల రేషన్ (పీడీఎస్ ) బియ్యం పట్టుబడింది. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం ఉదయం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా.. మండల పరిధి సుర్మాయిగూడ గ్రామ శివారులోని ఓ నిర్జన ప్రాంతంలో లారీలో అక్రమంగా రేషన్ బియ్యం లోడ్ చేస్తున్నట్టు సమాచారం వచ్చింది. పోలీసులు వెళ్లి తనిఖీ చేసి రేషన్ బియ్యంగా నిర్ధారించారు. ఎల్బీనగర్‌కు చెందిన సయ్యద్ ఫయాజ్ ఆదేశాలతో మండలంలోని వివిధ గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి రేషన్ బియ్యం కొనుగోలు చేసి చిన్న చిన్న వాహనాల ద్వారా ఇక్కడకు తీసుకొచ్చినట్టు తేల్చారు. రేషన్ బియ్యం లారీలో నింపి మహారాష్ట్రకు తరలించాల్సి ఉన్నదని మహారాష్ట్రకు చెందిన డ్రైవర్ బాలాజీ దుల్బాజీ సొంటక్కె పోలీసులకు తెలిపాడు. సయ్యద్ ఆదేశాలతోనే ఇదంతా చేస్తున్నట్టు వెల్లడించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని డ్రైవర్ బాలాజీని అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు. నిందితుడు సయ్యద్ ఫయాజ్ పరారీలో ఉన్నాడని చెప్పారు.



రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆంజనేయులు

## సర్టిఫికెట్ల ప్రదానం

చేవెళ్ల రూరల్, నవంబర్ 8 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు దేశమల్ల ఆంజనేయులు జన్మదినం సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మండల పరిధి ఇబ్రహీంపల్లి రెవెన్యూలోని జీపీఆర్ ఫాం హౌస్‌లో వివేకానంద బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన బీఆర్ఎస్ నాయకులకు దేశమల్ల ఆంజనేయులు, స్థానిక బీఆర్ఎస్ నాయకుడు చందు తదితరులు సర్టిఫికెట్లు అందజేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు కెప్టెన్ అంజన్‌గౌడ్, శేఖర్, వీరాంజనేయులు, నవీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సులో నగలు చోరీ

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 8: బస్సులో వెళ్తున్న మహిళ వద్ద ఉన్న రూ.15 లక్షల విలువైన బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. ఏపీలోని మండపేటకు చెందిన గీతారత్నం బంగారు ఆభరణాలను బ్యాగులో పెట్టుకుని ఓ ట్రావెల్స్ బస్సులో హైదరాబాద్ బయలుదేరింది. ఆ బస్సు విజయవాడలో ఓసారి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నార్కట్‌పల్లి ప్రాంతంలో టీ తాగేందుకు మరోసారి ఆగింది. ఆయా సమయాల్లో పలువురు ప్యాసింజర్లు దిగిపోయారు. నార్కట్‌పల్లి వద్ద బస్సు తిరిగి బయలుదేరిన సమయంలో తన బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగు చోరీకి గురయిందని గుర్తించింది. బాధితురాలు వెంటనే బస్సు డ్రైవర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లింది. నగర శివారులోని అబ్దుల్లాపూర్‌మెట్టులోని రామోజీ ఫిల్మ్‌సిటీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అదే విధంగా బాధిత మహిళ అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల సహకారం తీసుకుని నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలుస్తున్నది.

## ఆర్థికసాయం అందజేత

ఆమనగల్లు, నవంబర్8: మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి చందు మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ సభ్యుడు, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకుడు శేఖర్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.3వేల ఆర్థిక సాయం అందజేశాడు. ఆయన వెంట శెట్టిపల్లి వెంకటయ్య, రాజు, నిరంజన్, వెంకటేశ్, శెట్టిపల్లి మధు, శ్రీను పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి చేయూత

కడ్తాల్ (తలకొండపల్లి) నవంబర్ 8: తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన వెంకటయ్య ఇంటి నిర్మాణానికి శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ వెంకటేష్ తన ట్రస్టు ద్వారా సిమెంట్, సీకులు ఇప్పించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌యాదవ్, మాజీ ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీశైలం యాదవ్, రవి, జంగయ్య, శేఖర్ ఉన్నారు.



సిమెంట్, సీకులు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు